02-03-26 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - స్మృతిలో ఉంటూ ఇతరుల చేత స్మృతి యొక్క అభ్యాసాన్ని చేయించండి, యోగము చేయించేవారి బుద్ధియోగము ఇటూ-అటూ భ్రమించకూడదు"**

**ప్రశ్న:-** ఏ పిల్లలపై చాలా పెద్ద బాధ్యత ఉంది? వారు ఏ విషయము పట్ల తప్పకుండా అటెన్షన్ పెట్టాలి?

**జవాబు:-** ఏ పిల్లలైతే నిమిత్త టీచర్లుగా అయ్యి ఇతరుల చేత యోగము చేయిస్తారో, వారిపై చాలా పెద్ద బాధ్యత ఉంది. ఒకవేళ యోగము చేయించే సమయములో బుద్ధి బయట భ్రమిస్తే సర్వీస్‌కు బదులుగా డిస్సర్వీస్ చేస్తారు, అందుకే - నా ద్వారా పుణ్య కార్యము జరుగుతూ ఉండాలి అని అటెన్షన్ పెట్టాలి.

**పాట:- ఓం నమ: శివాయ...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. రాజ్యాధికారం యొక్క మెడల్‌ను తీసుకునేందుకు అందరి హృదయాలను సంతోషపరచాలి. చాలా-చాలా దయార్ద్ర హృదయులుగా అయి తమ కళ్యాణాన్ని మరియు సర్వుల కళ్యాణాన్ని చేయాలి. కష్టపడి ఎముక ఎముకను సేవలో పెట్టాలి.
2. దేహాభిమానములోకి వచ్చి డిస్సర్వీస్ చేయకూడదు. సదా పుణ్య కార్యాలే చేయాలి. తమ సమానముగా బ్రాహ్మణులుగా తయారుచేసే సేవను చేయాలి. సర్వీసబుల్‌గా ఉన్నవారికి గౌరవము ఇవ్వాలి.

**వరదానము:- మనన శక్తి ద్వారా వేస్ట్ యొక్క వెయిట్ (వ్యర్థము యొక్క బరువును) సమాప్తము చేసే సదా శక్తిశాలి భవ**

ఆత్మపై వ్యర్థము యొక్క బరువే ఉంది. వ్యర్థ సంకల్పాలు, వ్యర్థ వాణి, వ్యర్థ కర్మలు, వీటి వలన ఆత్మ బరువెక్కిపోతుంది. ఇప్పుడు ఈ బరువును సమాప్తము చేయండి. ఈ బరువును సమాప్తము చేయడానికి సదా సేవలో బిజీగా ఉండండి, మనన శక్తిని పెంచండి. మనన శక్తితో ఆత్మ శక్తిశాలిగా అవుతుంది. ఏ విధముగా భోజనము జీర్ణము అయిన తర్వాత రక్తముగా మారుతుందో, ఆ తర్వాత అది శక్తిలా పని చేస్తుందో, అదే విధముగా మననము చేయడము ద్వారా ఆత్మ శక్తి పెరుగుతుంది.

**స్లోగన్:- ఎవరైతే తమ స్వభావాన్ని సరళము చేసుకుంటారో, వారి సమయము వ్యర్థముగా పోదు.**

## అవ్యక్త ప్రేరణలు

**నిశ్చయమనే పునాదిని దృఢముగా చేసుకుని సదా నిర్భయముగా మరియు నిశ్చింతగా ఉండండి**

ఎవరైతే నిశ్చియబుద్ధి కలవారిగా ఉంటారో వారు నిశ్చింతగా ఉంటారు, వారికి ఏ విధమైన చింతన లేక చింత ఉండదు. "ఏమి అయ్యింది? ఎందుకు అయ్యింది? ఇలా అవ్వకుండా ఉండి ఉంటే" - ఇది వ్యర్థ చింతన. నిశ్చయబుద్ధి కలవారు నిశ్చింతగా ఉంటారు, వారు ఎప్పుడూ వ్యర్థ చింతన చెయ్యరు. సదా స్వచింతనలో ఉండేవారు స్వస్థితి ద్వారా పరిస్థితిపై విజయాన్ని ప్రాప్తి చేసుకుంటారు.

"మురళి సారము"

03-03-26 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - మీరు రూప్ బసంత్‌లు (యోగ స్వరూపులు, జ్ఞాన స్వరూపులు), మీ నోటి నుండి సదా జ్ఞాన రత్నాలే వెలువడాలి, కొత్తవారు ఎవరైనా వచ్చినప్పుడు వారికి తండ్రి పరిచయాన్ని ఇవ్వండి"**

**ప్రశ్న:-** మీ అవస్థను ఏకరసముగా తయారుచేసుకోవడానికి సాధనము ఏమిటి?

**జవాబు:-** సాంగత్యాన్ని సంభాళించుకున్నట్లయితే అవస్థ ఏకరసముగా అవుతూ ఉంటుంది. సదా మంచి సర్వీసబుల్ విద్యార్థుల సాంగత్యాన్ని చేయాలి. ఒకవేళ ఎవరైనా జ్ఞానము మరియు యోగము గురించి కాకుండా తప్పుడు మాటలను మాట్లాడుతున్నట్లయితే, నోటి నుండి రత్నాలకు బదులుగా రాళ్ళు వెలువడుతున్నట్లయితే, అటువంటివారి సాంగత్యము విషయములో సదా జాగ్రత్తగా ఉండాలి.

**పాట:- రాత్రి ప్రయాణీకుడా అలసిపోకు...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. తెలివైనవారిగా అయి అందరికీ తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి. ఎప్పుడూ నోటి ద్వారా రాళ్ళను విసిరి డిస్సర్వీస్ చేయకూడదు. జ్ఞాన-యోగాల గురించి తప్ప ఇంకేమీ చర్చించకూడదు.
2. ఎవరైతే రూప్-బసంతులుగా (యోగ స్వరూపులుగా, జ్ఞాన స్వరూపులుగా) ఉంటారో, సర్వీసబుల్‌గా ఉంటారో, వారి సాంగత్యమే చేయాలి. ఎవరైతే తప్పుడు మాటలను వినిపిస్తారో, వారి సాంగత్యాన్ని చేయకూడదు.

**వరదానము:- జ్ఞానము ద్వారా రావణుడి బహురూపాలను తెలుసుకుని అతడి ఆకర్షణ నుండి ముక్తులుగా ఉండే ధైర్యశాలి భవ**

ఏ పిల్లలైతే జ్ఞానము ద్వారా రావణుడి బహురూపాలను బాగా తెలుసుకున్నారో, వారి ఎదురుగా అతడు దగ్గరకు కూడా రాలేడు. బంగారు రూపాన్ని ధరించినా, వజ్రతుల్యమైన రూపాన్ని ధరించినా కానీ అతడి ఆకర్షణలోకి రారు. అటువంటి సత్యమైన సీతలుగా అయి గీత లోపల ఉండే లక్ష్యము పెట్టుకుని ధైర్యశాలులుగా కండి. అప్పుడు ఈ రావణుడి యొక్క పెద్ద సైన్యము దాడి చేసేందుకు బదులుగా మీకు సహయోగిగా అవుతుంది. ప్రకృతి యొక్క పంచ తత్వాలు మరియు పంచ వికారాలు ట్రాన్స్ఫర్ అయి మీ సేవ కొరకు అక్కడికి వస్తాయి.

**స్లోగన్:- సేవలలో సఫలతను ప్రాప్తి చేసుకోవాలంటే నిర్మానచిత్తము యొక్క విశేషతను ధారణ చేయండి.**

## <u>అవ్యక్త ప్రేరణలు</u>

**నిశ్చయమనే పునాదిని దృఢముగా చేసుకుని సదా నిర్భయముగా మరియు నిశ్చింతగా ఉండండి**

విజయులుగా అయ్యేందుకు పునాది - "నిశ్చయము". పునాది ఒకవేళ పక్కాగా ఉన్నట్లయితే భవనము కదలలేదు, నిశ్చింతగా ఉంటారు. ఒకవేళ పునాది కచ్చాగా ఉన్నట్లయితే కొద్దిపాటి తుఫాను వచ్చినా కానీ, కొద్దిగా భూమి కంపించినా కానీ, మా భవనము కూలిపోదు కదా లేక పగుళ్ళు ఏమీ రావు కదా అని భయమేస్తుంది. కానీ నిశ్చయమనే పునాది పక్కాగా ఉన్నట్లయితే నిర్భయులుగా మరియు నిశ్చింతగా ఉంటారు.

"మురళి సారము"

04-03-26 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - మీ వ్యాపారము మనుష్యులను మేలుకొలపడము, మార్గాన్ని తెలియజేయడము, ఎంతగా మీరు దేహీ-అభిమానులుగా అయి తండ్రి పరిచయాన్ని వినిపిస్తారో, అంతగా కళ్యాణము జరుగుతుంది"**

**ప్రశ్న:-** పేద పిల్లలు తమకున్న ఏ విశేషత ఆధారముగా షావుకారుల కంటే ముందుకు వెళ్తారు?

**జవాబు:-** పేదవారిలో దాన-పుణ్యాల పట్ల చాలా శ్రద్ధ ఉంటుంది. పేదవారు భక్తిని కూడా ప్రేమతో, తపనతో చేస్తారు. సాక్షాత్కారాలు కూడా పేదవారికి కలుగుతాయి. షావుకారులకు తమ ధనము యొక్క నషా ఉంటుంది, వారి ద్వారా పాపాలు ఎక్కువగా జరుగుతాయి. అందుకే పేద పిల్లలు వారి కంటే ముందుకు వెళ్ళిపోతారు.

**పాట:- ఓం నమ: శివాయ...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. దేహాభిమానములోకి వచ్చి ఏ విధమైన ఫ్యాషన్లు చేయకూడదు. ఎక్కువ అభిరుచి ఉంచుకోకూడదు. చాలా-చాలా సాధారణముగా నడుచుకోవాలి.
2. పరస్పరములో చాలా-చాలా ఆత్మిక స్నేహముతో నడుచుకోవాలి, ఎప్పుడూ కూడా ఉప్పునీరులా అవ్వకూడదు. బాబాకు సుపుత్రులుగా అవ్వాలి. అహంకారములోకి ఎప్పుడూ రాకూడదు.

**వరదానము:- తమ భాగ్యము మరియు భాగ్యవిధాత యొక్క గుణగానము చేసే సదా ప్రసన్నచిత్త భవ**

బ్రాహ్మణ పిల్లలందరికీ జన్మించగానే కిరీటము, సింహాసనము, తిలకము జన్మ సిద్ధ అధికారము రూపములో ప్రాప్తిస్తాయి. కావున మెరుస్తూ ఉన్న భాగ్య సితారను చూస్తూ తమ భాగ్యము మరియు భాగ్యవిధాత యొక్క గుణగానము చేస్తూ ఉండండి, అప్పుడు గుణ సంపన్నులుగా అయిపోతారు. తమ బలహీనతల గుణగానము చేయకండి. భాగ్యము యొక్క గుణగానము చేస్తూ ఉండండి, ప్రశ్నల నుండి దూరముగా ఉండండి, అప్పుడు సదా ప్రసన్నచిత్తులుగా ఉండే వరదానము ప్రాప్తిస్తుంది. అప్పుడు ఇతరులను కూడా సహజముగా ప్రసన్నము చేయగలరు.

**స్లోగన్:- ఏకనామీ మరియు ఎకానమీతో నడుచుకోవడమే బ్రాహ్మణ జీవితములో సఫలతకు ఆధారము.**

## అవ్యక్త ప్రేరణలు

**నిశ్చయమనే పునాదిని దృఢముగా చేసుకుని సదా నిర్భయముగా మరియు నిశ్చింతగా ఉండండి**

నిశ్చయము సదా నిశ్చింతగా చేస్తుంది మరియు ఎవరైతే నిశ్చింత స్థితిలో ఉంటూ ఏ కార్యమునైనా చేస్తారో వారు ఆ కార్యములో తప్పకుండా సఫలురవుతారు ఎందుకంటే నిశ్చింత స్థితిలో బుద్ధి యథార్థ నిర్ణయము తీసుకుంటుంది. యథార్థ నిర్ణయానికి ఆధారము - నిశ్చయ బుద్ధి, నిశ్చింత స్థితి, ఇక అందులో ఆలోచించవలసిన అవసరము కూడా ఉండదు.

05-03-26 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - తండ్రికి జ్ఞాన స్వరూప ఆత్మలైన పిల్లలే ప్రియమైనవారు, అందుకే తండ్రి సమానముగా మాస్టర్ జ్ఞాన సాగరులుగా అవ్వండి"**

**ప్రశ్న:-** కళ్యాణకారీ యుగములో తండ్రి పిల్లలందరికీ ఏ స్మృతిని ఇప్పిస్తారు?

**జవాబు:-** పిల్లలూ, మీరు మీ ఇంటిని విడిచి 5 వేల సంవత్సరాలయ్యింది. మీరు 5 వేల సంవత్సరాలలో 84 జన్మలు తీసుకున్నారు, ఇప్పుడిది అంతిమ జన్మ, వానప్రస్థ అవస్థ, అందుకే ఇప్పుడు ఇంటికి వెళ్ళేందుకు ఏర్పాట్లు చేసుకోండి, తర్వాత సుఖధామములోకి వస్తారు. గృహస్థ వ్యవహారములో ఉండండి కానీ ఈ అంతిమ జన్మలో పవిత్రముగా అయి తండ్రిని స్మృతి చేయండి.

**పాట:- సభలో జ్యోతి వెలిగింది...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. యోగాగ్ని ద్వారా వికర్మల మాలిన్యాన్ని భస్మము చేసుకుని పావనముగా అవ్వాలి. ఇప్పుడిది వానప్రస్థ అవస్థ, అందుకే తిరిగి ఇంటికి వెళ్ళేందుకు సంపూర్ణ సతోప్రధానముగా అవ్వాలి.
2. ఈ కళ్యాణకారీ యుగములో తండ్రి సమానముగా దుఃఖహర్త-సుఖకర్తగా అవ్వాలి.

**వరదానము:- సదా కంబైండ్ స్వరూపపు స్మృతి ద్వారా కష్టమైన కార్యాన్ని సహజము చేసే డబల్ లైట్ భవ**

ఏ పిల్లలైతే నిరంతరము స్మృతిలో ఉంటారో వారు సదా తోడును అనుభవము చేస్తారు. వారి ఎదురుగా ఏ సమస్య వచ్చినా కానీ వారు స్వయాన్ని కంబైండ్‌గా అనుభవము చేస్తారు, గాభరా పడరు. ఈ కంబైండ్ స్వరూపపు స్మృతి ఎటువంటి కష్టమైన కార్యాన్ని అయినా సహజము చేసేస్తుంది. ఎప్పుడైనా ఏదైనా పెద్ద విషయము ఎదురుగా వస్తే మీ భారాన్ని బాబాపై ఉంచి స్వయం డబుల్ లైట్‌గా అయిపోండి, అప్పుడు ఫరిశ్తా సమానముగా పగలు-రాత్రి సంతోషములో మనసు ద్వారా నాట్యము చేస్తూ ఉంటారు.

**స్లోగన్:- ఏ కారణాన్ని అయినా నివారణ చేసి సంతుష్టముగా ఉండే మరియు సంతుష్టము చేసేవారే సంతుష్టమణులు.**

**<u>అవ్యక్త ప్రేరణలు</u>**

**నిశ్చయమనే పునాదిని దృఢముగా చేసుకుని సదా నిర్భయముగా మరియు నిశ్చింతగా ఉండండి**

ప్రతి అడుగు శ్రీమతమనుసారముగా ఉన్నట్లయితే సదా నిశ్చింతగా ఉంటారు మరియు నిశ్చింతగా ఉన్నట్లయితే సదా యథార్థ నిర్ణయము ఇస్తారు. ఎప్పుడైతే నిర్ణయము యథార్థముగా ఉంటుందో అప్పుడు విజయులు అవుతారు. త్రికాలదర్శీ ఆత్మ సదా నిశ్చింతగా ఉంటుంది ఎందుకంటే మా విజయము లభించే ఉంది అని వారికి నిశ్చయము ఉంటుంది.

06-03-26 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - సత్యమైన ముక్తిదళముగా అయి అందరినీ ఈ పాపపు ప్రపంచము నుండి పుణ్యము యొక్క ప్రపంచములోకి తీసుకువెళ్ళాలి, అందరి మునిగి ఉన్న నావలను తీరానికి చేర్చాలి"**

**ప్రశ్న:-** ఏ నిశ్చయము పిల్లలు ప్రతి ఒక్కరి బుద్ధిలో నంబరువారుగా కూర్చుంటుంది?

**జవాబు:-** పతిత-పావనుడైన మన అత్యంత ప్రియమైన బాబా, మనకు స్వర్గ వారసత్వాన్ని ఇస్తున్నారు, ఈ నిశ్చయము ప్రతి ఒక్కరి బుద్ధిలో నంబరువారుగా కూర్చుంటుంది. ఒకవేళ ఎవరికైనా పూర్తి నిశ్చయము ఏర్పడినా కానీ, మాయ ఎదురుగా నిలబడి ఉంది. తండ్రిని మర్చిపోతారు, ఫెయిల్ అయిపోతారు. ఎవరికైతే నిశ్చయము కూర్చుంటుందో, వారు పావనముగా అయ్యే పురుషార్థములో నిమగ్నమైపోతారు. ఇప్పుడు ఇక ఇంటికి వెళ్ళాలి అని వారి బుద్ధిలో ఉంటుంది.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. గౌరవపూర్వకముగా పాస్ అయ్యేందుకు శిక్షల నుండి విముక్తులయ్యే పురుషార్థము చేయాలి. స్మృతిలో ఉంటేనే స్కాలర్‌షిప్ తీసుకునేందుకు అధికారులుగా అవ్వగలరు.
2. సత్యాతి-సత్యమైన పాండవులుగా అయి అందరి చేత ఆత్మిక యాత్రను చేయించాలి. ఏ రకమైన హింస చేయకూడదు.

**వరదానము:- లైట్ హౌస్ స్థితి ద్వారా పాప కర్మలను సమాప్తము చేసే పుణ్య ఆత్మా భవ**

ఎక్కడైతే లైట్ (వెలుగు) ఉంటుందో అక్కడ ఎటువంటి పాప కర్మ జరగదు. సదా లైట్ హౌస్ స్థితిలో ఉన్నట్లయితే మాయ ఎటువంటి పాప కర్మనూ చేయించలేదు, సదా పుణ్య ఆత్మగా అయిపోతారు. పుణ్య ఆత్మ సంకల్పములో కూడా ఎటువంటి పాప కర్మ చేయలేదు. ఎక్కడైతే పాపము ఉంటుందో అక్కడ తండ్రి స్మృతి ఉండదు. అందుకే దృఢ సంకల్పము చెయ్యండి - నేను పుణ్య ఆత్మను, పాపము నా ఎదురుగా రాలేదు. స్వప్నములో లేక సంకల్పములో కూడా పాపమును రానివ్వకండి.

**స్లోగన్:- ఎవరైతే ప్రతి దృశ్యాన్ని సాక్షిగా అయ్యి చూస్తారో వారే సదా హర్షితముగా ఉంటారు.**

**<u>అవ్యక్త ప్రేరణలు</u>**

**నిశ్చయమనే పునాదిని దృఢముగా చేసుకుని సదా నిర్భయముగా మరియు నిశ్చింతగా ఉండండి**

నిశ్చయబుద్ధి కల పిల్లలు సదా హర్షితముగా మరియు నిశ్చింతగా ఉంటారు. చింత అనేది సంతోషాన్ని సమాప్తము చేస్తుంది మరియు నిశ్చింతగా ఉన్నట్లయితే సదా సంతోషము ఉంటుంది. ఎప్పుడైనా ఏ విషయములోనైనా - ఎందుకు జరిగింది, ఎలా జరిగింది, ఏమవుతుందో... అన్న ప్రశ్నలు వస్తే, అప్పుడు చింత కలుగుతుంది. ఎందుకు, ఏమిటి, ఎలా - ఇది చింతతో కూడిన అల. కొంతమంది ఏమంటారంటే - నాకే ఎందుకు ఇలా జరుగుతుంది? నాకే ఈ బంధనము ఎందుకు ఉంది! నా వెనుకే మాయ ఎందుకు వస్తుంది! ఎందుకని నా లెక్కాచారమే కఠినముగా ఉంది? "ఎందుకు" అనేది రావటమనగా చింతతో కూడిన అల వచ్చినట్లు. ఎవరైతే ఈ చింతల నుండి దూరముగా ఉంటారో వారే నిశ్చింతగా ఉంటారు.

07-03-26 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - మీరు ఈ సమయములో తండ్రితో పాటు సేవలో సహాయకులుగా అయ్యారు, అందుకే మీ స్మరణ జరుగుతుంది, పూజ జరగదు, ఎందుకంటే శరీరము అపవిత్రముగా ఉంది"**

**ప్రశ్న:-** ఏ నషా పిల్లలైన మీ బుద్ధిలో నిరంతరము ఉండాలి?

**జవాబు:-** మేము శివబాబా పిల్లలము, వారి నుండి రాజయోగాన్ని నేర్చుకుని స్వర్గ రాజ్యము యొక్క వారసత్వాన్ని తీసుకుంటాము, ఈ నషా మీకు నిరంతరము ఉండాలి. విశ్వానికి యజమానులుగా అవ్వాలంటే చాలా జాగ్రత్తగా చదువుకోవాలి మరియు చదివించాలి. ఎప్పుడూ కూడా తండ్రికి నింద తీసుకురాకూడదు. ఎవ్వరితోనూ కొట్లాడకూడదు, గొడవపడకూడదు. మీరు గవ్వ నుండి వజ్రము వలె అవుతారు కావున మంచి రీతిలో ధారణ చేయాలి.

**పాట:- ఎవరైతే ప్రియునితో ఉన్నారో...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. అందరితోనూ మధురముగా మాట్లాడాలి, తండ్రికి నింద తీసుకువచ్చే పనులేవీ చేయకూడదు. దేహాభిమానాన్ని దానము చేసి ఆత్మాభిమానులుగా మరియు పరమాత్మాభిమానులుగా అవ్వాలి.
2. ఏ జ్ఞాన ధనమైతే లభిస్తుందో, దానిని దానము చేయాలి. చదువు ద్వారా రాజ్యము లభిస్తుంది - ఈ నషాలో స్థిరముగా ఉండాలి. అటెన్షన్ పెట్టి చదువు చదువుకోవాలి.

**వరదానము:- సాక్షి స్థితి అనే సీట్ ద్వారా ఆందోళన అనే పదాన్ని సమాప్తము చేసే మాస్టర్ త్రికాలదర్శీ భవ**

ఈ డ్రామాలో ఏది జరిగినా అందులో కళ్యాణము నిండి ఉంది. ఎందుకు, ఏమిటి అనే ప్రశ్నలు తెలివైనవారిలో తలెత్తవు. నష్టములో కూడా కళ్యాణము ఇమిడి ఉంది. తండ్రి తోడు మరియు తండ్రి చేయి ఉన్నట్లయితే అకళ్యాణము జరగజాలదు. ఇటువంటి గౌరవపూర్వకమైన సీట్ పై ఉన్నట్లయితే ఎప్పుడూ ఆందోళనకు లోనవ్వరు. సాక్షీతనపు సీట్ ఆందోళన అనే మాటను సమాప్తము చేసేస్తుంది, అందుకే త్రికాలదర్శిగా అయ్యి ప్రతిజ్ఞ చేయండి - ఆందోళన చెందము, ఆందోళన కలిగించము అని.

**స్లోగన్:- తమ సర్వ కర్మేంద్రియాలను ఆర్డర్ అనుసారముగా నడిపించటమే స్వరాజ్య అధికారిగా అవ్వటము.**

## అవ్యక్త ప్రేరణలు

**నిశ్చయమనే పునాదిని దృఢముగా చేసుకుని సదా నిర్భయముగా మరియు నిశ్చింతగా ఉండండి**

నిశ్చయబుద్ధి కలవారు అంటే అర్థము నిశ్చింత చక్రవర్తులు, వారే బాబా సమానమైనవారు. వినాశీ ధనము కలవారు ఎంతగా సంపాదిస్తారో అంతగానే సమయమనుసారముగా చింతలో ఉంటారు. కానీ ఎవరికైతే - మేము ఈశ్వరీయ ఖజానాలకు యజమానులము మరియు పరమాత్మునికి బాలకులము అన్న విశ్వాసము ఉంటుందో, వారు సదా స్వప్నములో కూడా నిశ్చింత చక్రవర్తులుగా ఉంటారు, ఎందుకంటే వారికి - ఈ ఈశ్వరీయ ఖజానాలు ఈ జన్మలోనే కాక అనేక జన్మలు తోడుగా ఉన్నాయి, తోడుగా ఉంటాయి అని విశ్వాసము ఉంటుంది. అందుకే వారు నిశ్చయబుద్ధి కలవారిగా నిశ్చింతగా ఉంటారు.

"మురళి సారము"

08-03-26 ప్రాతః మురళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్-18-01-2009 మధువనం

**"40 సంవత్సరాల అవ్యక్త పాలనకు రిటర్న్ - 4 విషయాలు - శుభ చింతకులుగా అవ్వండి, శుభ చింతన చేయండి, శుభ వృత్తి ద్వారా శుభ వాయుమండలాన్ని తయారుచేయండి మరియు (0) జీరో మరియు హీరోల స్మృతిలో ఉండండి"**

- ❖ జ్ఞాన స్వరూప ఆత్మలైన పిల్లలుగానైతే ఉన్నారు కానీ స్నేహమనే సబ్జెక్టు అవసరము ఎందుకంటే స్నేహీ పిల్లలు శ్రమ యొక్క అనుభవములో తక్కువగా ఉంటారు మరియు ప్రేమ యొక్క అనుభవములో సహజముగా ఉంటారు. జ్ఞానము బీజము, కానీ ప్రేమ అనే నీరు బీజానికి ప్రాప్తి అనే ఫలాలను జోడిస్తుంది.
- ❖ జీరో ఏమి గుర్తు తెప్పిస్తుందంటే – నేను హీరోను, సత్యమైన హీరోను, మహాన్ హీరోను మరియు హీరో పాత్రధారిగా అయ్యి ప్రతి కార్యాన్ని హీరో సమానముగా చేయాలి.
- ❖ మొదటి విషయము – సదా శుభ చింతకులు, ఎవరి బలహీనతను చూసినా లేక విన్నా దయార్ద్ర హృదయులై, శుభ చింతకులై వారికి సహయోగాన్ని ఇవ్వవలసిందే. బలహీనతను చూడకూడదు, కానీ సహయోగమునైతే ఇవ్వవలసిందే. రెండవది శుభ చింతన. శుభ చింతన కోసం స్వమానానికి సంబంధించిన ఏదో ఒక టైటిల్‌ను మనసుకు హోమ్‌వర్క్‌గా ఇవ్వండి, మనసు యొక్క టైమ్ టేబుల్‌ను తయారుచేయండి. మూడవది, శుభ వృత్తి. నాలుగవది, శుభ వాయుమండలాన్ని తయారుచేయడము.
- ❖ మీరు విశ్వ పరివర్తకులు, ఈ స్వమానము ఉంది కదా! ఎవరు ఎదురుగా వచ్చినా కానీ వారిని ఖాళీ చేతులతో పంపించకండి, ఏదో ఒక గుణము యొక్క కానుకను, ముఖము ద్వారానైనా, నడవడిక ద్వారానైనా, నోటి ద్వారానైనా గుణము యొక్క కానుకను ఇవ్వకుండా కలవకండి.

**వరదానము:- సూక్ష్మ సంకల్పాల బంధనము నుండి కూడా ముక్తులుగా అయ్యి ఉన్నత స్థితిని అనుభవము చేసే నిర్బంధన భవ**

పిల్లలు ఎంత నిర్బంధనులుగా ఉంటారో వారు అంత ఉన్నత స్థితిలో స్థితులై ఉండగలరు. అందుకే చెక్ చేసుకోండి – మనసా, వాచా మరియు కర్మణాలో సూక్ష్మముగా కూడా ఎటువంటి దారమూ చిక్కుకుని లేదు కదా! ఒక్క తండ్రి తప్ప మరెవ్వరూ గుర్తుకు రాకూడదు. మీ దేహము గుర్తుకు వచ్చినా సరే, దేహముతో పాటు దేహ సంబంధాలు, పదార్థాలు, ప్రపంచము అన్నీ ఒకదానివెనుక ఒకటి వచ్చేస్తాయి. నేను నిర్బంధనుడిని – ఈ వరదానాన్ని స్మృతిలో ఉంచుకుని మొత్తము ప్రపంచమంతటినీ మాయ వల నుండి విముక్తిగా చేసే సేవ చేయండి.

**స్లోగన్:- దేహీ-అభిమానీ స్థితి ద్వారా తనువు మరియు మనసు యొక్క అలజడిని సమాప్తము చేసేవారే అచలముగా ఉంటారు.**

## అవ్యక్త ప్రేరణలు

**నిశ్చయమనే పునాదిని దృఢముగా చేసుకుని సదా నిర్భయముగా మరియు నిశ్చింతగా ఉండండి**

సమస్యల పని రావటము, నిశ్చయబుద్ధి ఆత్మల పని సమాధాన స్వరూపముతో సమస్యను పరివర్తన చెయ్యటము. ఎందుకని? బ్రాహ్మణ ఆత్మలైన మీలోని ప్రతి ఒక్కరూ బ్రాహ్మణ జన్మ తీసుకోవటముతోనే – మేము మాయాజీతులుగా అయ్యేవారము అని మాయను ఛాలెంజ్ చేసారు. సమస్య స్వరూపము మాయ స్వరూపము. ఛాలెంజ్ చేసిన తర్వాత మరి మాయ ఎదిరించడమైతే ఎదిరిస్తుంది, కానీ మీరు దానిని నిశ్చయబుద్ధి విజయీ స్వరూపముతో, నథింగ్ న్యూ (కొత్తేమీ కాదు) అని భావిస్తూ దాటేసినట్లయితే నిశ్చింత చక్రవర్తులుగా ఉంటారు.